# ఆయన సొంతమైన ఎరుక ఇలలో కుమారుని దేవత్వాన్ని ప్రతిఫలింప జేస్తుంది

యేసు దేవత్వం యొక్క రుజువును గూర్చిన ఒక భాగం దైవికమైన ఆయన ఎరుకయే. యేసు యొక్క వ్యక్తిగత జీవితాన్ని గూర్చిన సమాచారం మనకు కొద్దిగా లభించినా, సువార్త రచనలలో మనకు అనుగ్రహింపబడిన పరిజ్ఞానం – ఆయన తన దేవత్వాన్ని గూర్చి ఎరిగినవాడైయున్నట్టు తెలుపుతున్నాయి. తన పరిచర్యలో దైవికమైన ఆయన సర్వశక్తి, సర్వజ్ఞతలను ఆయన సాధనాలుగా వినియోగించుకొన్నాడు. విమోచకుడుగా తన పాత్రను నెరవేర్చడంలో – యితరుల యొక్క ప్రస్తుతపు మరియు భవిష్యత్ ఆలోచనలు, కార్యములతో సహా – జరుగబోయే సమస్తం ఆయన ఎరిగినవాడై యున్నాడు.

## తండ్రితో తన సంబంధాన్ని గూర్చిన ఆయన జ్ఞానము

బాల్యదశనుండియే, రమారమి *Bar Mitzvah* వయస్సు[1]నుండే తండ్రియొక్క ఏర్పాటులో తన పాత్ర ఏమైయుందో యేసు గుర్తెరిగి ఉన్నాడు. మరియ యోసేపులు ఆయనను దేవాలములో కలిసికొన్నప్పుడు, ఈ సంభాషణ జరిగింది:

> ... కుమారుడా, మమ్మును ఎందుకీలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దుఃఖపడుచు నిన్ను వెదకుచుంటిమని ఆయనతో చెప్పగా, ఆయన – మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను (లూకా 2:48–50).

యేసు యోసేపును సూచించడం లేదు. "నీ తండ్రియు" అనే మరియ మాటలకు వ్యతిరేకంగా "నా తండ్రి" అని ఆయన వ్యత్యాసాన్ని కనుపరచాడు. పరలోకమందున్న తన తండ్రితో తనకున్న సంబంధాన్ని యేసు ఎరుగనివాడైయున్నట్టు ఏ రుజువును లేదు. దానికి బద్ధ వ్యతిరేకమైనదే నిజం!

యేసుని దేవత్వపు వెలుగులో తండ్రి/కుమారుల బాంధవ్యం యొక్క భావమేమి? మరోచోట ఆయన యిలా అన్నాడు, "సమస్తమును నా తండ్రిచేత నా కప్పగింపబడి యున్నది. తండ్రిగాక యెవడును కుమారుని ఎరుగడు; కుమారుడుగాకను, కుమారుడెవనికి ఆయనను బయలుపరచ నుద్దేశించునో వాడు గాకను మరి ఎవడును తండ్రిని

ఎరుగడు" (మత్తయి 11:27). సార్వత్రికమైనదియు (సమస్తమును), ప్రత్యేకమైనదియు ("తండ్రి గాక... కుమారుడు గాక") అనేదాన్ని యిది స్థిరపరచుతుంది. ఆ తండ్రి/కుమారుల ప్రత్యేక బాంధవ్యంలో సన్నిహితమైన, దైవికమైన బాంధవ్యం చేర్చకపోతే అది అర్థ రహితం. తండ్రితో కుమారునికి గల ఈ సంబంధం, తాను కోరుకొనినలాగు వారికి తండ్రిని గురించి తెలిపే సామర్థ్యం కుమారునికి కలుగజేస్తుంది.[2]

యేసు తన శిష్యులకు ఎత్తి చెప్పిన కొన్నింటి వెనుక "దైవికమైన పూర్వాంగ కార్య"మున్నది. ఉదాహరణకు, తండ్రియొద్దకు తానే ఏకైక మార్గమైయున్నట్టు తన్ను ప్రశ్నించిన తోమాకు యేసు తెలియజేశాడు. దాని మీదట, తండ్రిని చూచేలా అనుమతి యివ్వమని ఫిలిప్పు ఆయనను కోరాడు. తానెవరో తనకు తెలుసునన్న విషయానికి యేసు యొక్క ప్రత్యుత్తరం ఆశ్చర్యకరమైన మాదిరిగా ఉంది:

> ... నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు? తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? నేను మీతో చెప్పుచున్న మాటలు నా యంతట నేనే చెప్పుటలేదు; తండ్రి నాయందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు. తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నామని నమ్ముడి (యోహాను 14:9బి-11ఎ).

ఆయనయే తండ్రి కాదని ఆయనకు తెలుసు; ఆయన తండ్రియొక్క కుమారుడనియు ఆయనకు తెలుసు. వారిద్దరు ఎంత సన్నిహితమైన సంబంధం కలిగియున్నారంటే, ఒకరిని చూస్తే మరియొకరిని చూచినట్టును, ఒకరి (మాట) వింటే మరొకరి మాట విన్నట్టును కలిసియున్నారు.

మరొకసారి ప్రభువు యింకను ముందుకు వెళ్లి వారొకరినొకరు అన్యోన్యంగా ఎరిగిన వారైనందున తండ్రి దేనిని ఎలాగు చేయునో దానిని కుమారుడును అలాగే చేయునని చెప్పాడు. జీవమును, తీర్పును తండ్రి తన కుమారునికి అప్పగించినట్టునూ, అందునుబట్టి తండ్రియు కుమారుడును ఘనపరచబడవలసి యున్నట్టునూ చెప్పబడింది:

> కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను – తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును. తండ్రి, కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటినెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీరు ఆశ్చర్యపడునట్లు వీటికంటె గొప్ప కార్యములను ఆయనకు అగపరచును. తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రదికించునో ఆలాగే కుమారుడును తనకిష్టము వచ్చినవారిని బ్రదికించును. తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపరచు నట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు; కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు (యోహాను 5:19-23).

ఆయనకు (యేసుకు) తండ్రితోనున్న తన బాంధవ్యం యొక్క ఎరుక తండ్రివలె యేసుకూడ దైవం అనే పునాదిమీద ఆధారపడియుంది.

## తన దైవ జ్ఞానమును గూర్చిన ఆయన ఎరుక

మానవ సామర్థ్యానికి మించిన జ్ఞానాన్ని యేసు కలిగియున్నాడన్న మరొక విషయాన్ని పరిశీలించవలసినదై ఉంది. ఆ విషయం బహు తరచుగా సువార్తల రచనల్లో వస్తున్నందున, తేలికగా అలక్ష్యం చేయబడుతోంది.

మార్కు సువార్తనుండి తీయబడిన పలు ఉదాహరణలను మనం గమనించుదాం. (1) నలుగురు మనుష్యులచే మోసికొని తేబడిన పక్షవాయువుగల వానిని యేసు స్వస్థపరచినప్పుడు, వారు మాట్లాడక మునుపే ధర్మశాస్త్రోపదేశకులైన కొందరి ఆలోచనలను ఆయన ఎరిగియున్నట్టు మార్కు 2:8 చెప్పుతుంది. (2) పెద్దలచేతను, ప్రధాన యాజకులచేతను, ధర్మశాస్త్రోపదేశకులచేతను ఆయన నిరాకరింపబడవలసి ఉన్నట్టు యేసు తన శిష్యులకు బోధింపనారంభించాడు. ఆయన చంపబడతాడు, కాని మృతులలో నుండి మూడవ దినమున లేస్తానని సంగతి ఆయనకు తెలుసు (8:31; 9:9, 31; 10:33, 34). (3) దేవుని రాజ్యము బలముతో వచ్చుట తన సమకాలికులలో కొందరు చూస్తారని ఆయన ప్రవచించాడు (9:1). (4) తన అపొస్తలులు ఎదుర్కోబోయే హింసను గూర్చియు, వారిలో కొందరి మరణాన్ని గూర్చియు తెలిపాడు (10:39). (5) తన పరిచర్యమీద ప్రభావాన్ని కనుపరచబోయే కొన్ని వివరాలను ఆయన ముందుగానే చెప్పాడు (11:2–6). (6) యేసు ప్రశ్నింపబడినప్పుడు, తన్ను ప్రశ్నించిన వారి అంతరంగపు ఆలోచనలు, స్వభావము ఎరిగినదాన్ని ఆధారం చేసికొని ఆయన తరచుగా బదులిచ్చాడు (12:13–17). (7) రాబోవు దేవాలయపు నాశనమును గూర్చియు దాన్ని వెంబడించే భయంకరమైన విపత్తును గూర్చియు యేసు వివరంగా వర్ణించాడు (13:1–23). (8) యూదా తన్ను అప్పగిస్తాడనియు, పేతురు ముమ్మారు ఆయనను ఎరుగనని అంటాడనియు మరియు అపొస్తలులందరు అభ్యంతర పడతారనియు ఆయనకు ముందుగా తెలుసు (14:17–21, 27, 30).

యేసుకు కలిగియున్న మానవాతీత జ్ఞానం ప్రవక్తలు తమ ప్రవచనాల్లో వ్యక్తపరచిన దానికంటె ఎక్కువైనది కాదన్నట్టు ఒకడు భావించవచ్చు. యేసు యొక్క మానవాతీత జ్ఞానం లేక తెలివి – ఆయన సర్వజ్ఞత – కేవలం ప్రవచన వరమైయుండక, ఆయన దేవత్వం యొక్క తప్పనిసరి పరిణామమైయుంది: "తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన (పరిశుద్ధాత్మ) నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని" (యోహాను 16:15; యింకను యోహాను 16:30; 17:10; 21:17 మొదలైన వాటిని చూడు).

తన్ను గూర్చి తాను యేసు ఎంత పూర్ణంగా ఎరిగినవాడైయున్నాడో గమనించడానికి యిప్పుడు మనం సిద్ధమైయున్నాం. దేవుని కుమారుడుగాను, ఏర్పరచబడిన (మెస్సీయాగాను) తన సమత్వాన్ని యేసు ఎరుగు. ఎంత తరచుగా ఆయన తన మెస్సీయా స్థాయిని, కుమారత్వాన్ని నేపథ్యంలో నిలిపాడో చూచాం (మార్కు 8:30; మత్తయి 16:20). జాగ్రత్తతోకూడిన "కాల ప్రమాణ పట్టిక" ననుసరించి తన గుర్తింపును ఆయన ఎలా బయలుపరచుకొంటూ వెళ్లాడో మనం చూడబోతాం.

సూచనలు

[1]Milton Steinberg, *Basic Judaism* (New York: Harcourt, Brace & World, 1947), 133. యూదులలో పురుషుడు మతంలో ప్రవేశించే పురుషత్వపు వయస్సు 13-ను *Bar Mitzvah* "ఆజ్ఞల పుత్రుడు" అని దాని భావం; ఇది ఆ యువకుని గాని, దానిలో ప్రవేశించేటప్పుడు జరిగించే ఉత్సవాన్ని గాని సూచిస్తుంది.
[2] Cf. G. E. Ladd, *A Theology of the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 166-67. "యేసుకు తండ్రి ఏ విధంగా తెలియునో, తండ్రికి తన కుమారునికి ఆలాగే తెలియును ..." గనుక అది దైవికమైన అంతస్థులోని తెలివై లేక జ్ఞానమై ఉంటుంది.

## ఇతరులు యేసును దేవునిగా చూచారా?

తన సొంత గుర్తింపు యేసుకు తెలుసు. యేసును మరి యితరులును దానిని ఒప్పు కొంటుండగా అపొస్తలులు విన్నారు. యేసు దేవుడని మనం కూడా ఒప్పుకుంటాం; అయితే మనం అదృష్టవంతులం. యేసు యొక్క సంపూర్ణ గాథను మనం విన్నాం. లేఖనముల యొక్క సంపూర్ణ ప్రత్యక్షతను మనం చదివాం. బైబిలు యొక్క అద్భుతమైన అంతాన్ని మనం ఎరిగి దానికొరకు వేచియున్నాం.

ఒక గ్రంథాన్ని చదువుతూ దాని కథ ఎలా రాబోతుందో దాని చివరను చూడకుండ ఆగలేనంతగా ఎప్పుడైనా ఉత్సాహపూరితుడవయ్యావా? ఆశ్చర్యాన్ని కొలిపే దాని అంతమును గూర్చి ఎరిగినవాడవైయుండి, సంభాషణలలోను, వర్ణనలోను, వాటి సంబంధంలోనూ దాగియున్న భావాన్ని నీవు చదువుచుండగా గ్రహించడానికి ఆరంభిస్తావు. ముందుగానే అంతాన్ని ఎరగడంలో తృప్తిచెందిన ఫీలింగ్ మనం కలిగియున్నా, ఆ గ్రంథంలోని పాత్రలకు దాని అంతం తెలియకపోవచ్చు. వ్యక్తులు కొన్ని సంగతులను ఎందుకు చెప్తుతారు కొన్ని కార్యాలను ఎందుకు చేస్తారో మనం ఆశ్చర్యపోతూ ఉంటాం. తప్పక వారికి బాగా తెలిసియుండాలి! లేదు. అది ఎలా అంతమౌతుందో వారికి తెలియదు!

మనం లేఖనాలు చదువుతూ ఉండగా, ఎక్కువగా ఊహించడం సులభమే. కథనంతా తెలుసుకోవడం, అప్పుడు వాస్తవంగా జీవించుతున్నవారి లేక సంఘటనలను దాఖలు చేస్తున్నవారి మాటలు కార్యములపై మనకున్న ఆధిక్యతతోకూడిన దృష్టితో మనం ముందుకు నెట్టుకొని వెళ్లవచ్చు.

యేసు యొక్క అనుచరులేగాని, ఆయన వ్యతిరేకులేగాని ఆయన జీవితంయొక్క ఉపాఖ్యానములతో ఇమ్మానుయేలు – "దేవుడు మనకు తోడు" అనే రుజువును చూడడానికి సిద్ధపడలేదు. యేసునుగూర్చి సంపూర్ణ సత్యాన్ని చదివేవారంగా, సత్యాన్ని ఎదురు చూడని వారమై ఉండడానికి జాగ్రత్తపడాలి. మన ఎదుట అది బయటకు వచ్చేలా ఉండాలి. ఈ సూత్రాన్ని మనం కావాలని అలక్ష్యం చేయకూడదు. యుక్త కాలానికి ముందే దానిని ఎదురు చూడవద్దని, సత్యానికి కలుగబోయే లాభాన్ని గూర్చి ప్రభువు పలికాడు (యోహాను 8:32).

"యూదులకు రాజు," "మెస్సీయా," "దేవుని కుమారుడు" అనే పదాలు, ఆయన

దైవికమైన వ్యక్తి అనేదాన్ని సూచించకుండానే దైవ ప్రేరేపితులు కాని మనుష్యులు యేసును వర్ణించడానికి ఉపయోగించియుండవచ్చు. ఇశ్రాయేలు యొక్క గతంలో, రాజులు, అభిషేకింపబడినవారు (మెస్సీయాలు) ఇశ్రాయేలీయులందరు ఏకంగా "దేవుని కుమారులు" లేక దేవునిచే ఏర్పరచబడినవారు అని పిలువబడ్డారు.

యేసు దేవుని కుమారుడేగాక, కుమారుడైన దేవుడైయున్నట్టుకూడా ఒప్పింపబడే, సూచన ప్రాయమైన రుజువుకొరకు మనం ఎక్కడికి మరలాలి? క్రొత్త నిబంధనలోని యితర రచనలకు మనం వెళ్లవచ్చు; ఏదియేలాగున్నా, మనకు సువార్త రచనలే కావాలి. యేసు యొక్క వ్యక్తిగతమైన జీవితము, ఆయన బోధలు ఆయన దేవుడన్న విషయాన్ని నిజంగా ముందుకు తెస్తున్నాయి. యేసు దినాల్లోనివారు చూడలేని – రుజువులను వారికంటె ఎక్కువైన దివ్య దృష్టిగలవారమైనందున కాదుగాని, క్రొత్త నిబంధన ప్రత్యక్షతయంతటిని "ఎదురు చూడగల" భాగ్యము మనకు లభించినందున సువార్త రచనల్లో మనం చూడ గలుగుతున్నాం.